"సంపూర్ణంగా మరియు సంపన్నంగా అయ్యే డేట్ ను ఫిక్స్ చేసుకుని సమయమనుసారంగా ఇప్పుడు ఎవరెడీగా అవ్వండి"

ఈ రోజు బాప్ దాదా నలువైపులా ఉన్న పిల్లల యొక్క మూడు రూపాలను చూస్తున్నారు. ఏ విధంగానైతే బాబా యొక్క విశేషమైన మూడు సంబంధాలు గుర్తుంటాయో, అదే విధంగా పిల్లలవి కూడా మూడు రూపాలు చూసి హర్షిస్తున్నారు. మీ మూడు రూపాలూ తెలుసు కదా! ఈ సమయములో పిల్లలందరూ బ్రాహ్మణ రూపములో ఉన్నారు మరియు బ్రాహ్మణుల చివరి స్టేజ్ - బ్రాహ్మణుల నుండి ఫరిశ్తా, ఆ తర్వాత ఫరిశ్తా నుండి దేవత. అన్నిటికంటే విశేషమైనది వర్తమానములోని బ్రాహ్మణ జీవితము. బ్రాహ్మణ జీవితము అమూల్యమైనది. బ్రాహ్మణ జీవితము యొక్క విశేషత పవిత్రత. పవిత్రతయే బ్రాహ్మణ జీవితము యొక్క రియాలిటీ (వాస్తవికత). పవిత్రతయే బ్రాహ్మణ జీవితము యొక్క పర్సనాలిటీ (వ్యక్తిత్వము). పవిత్రతయే సుఖ-శాంతుల జనని. పవిత్రత ఎంతగా ఉంటుందో, అంతగానే సుఖము, శాంతి జీవితములో నేచురల్ గా మరియు నేచర్ గా (సహజంగా మరియు స్వభావంగా) ఉంటాయి. పవిత్ర ఆత్మల లక్ష్యము బ్రాహ్మణుల నుండి దేవతగా అవ్వటం కాదు, కానీ ముందుగా ఫరిశ్తాగా అవ్వాలి, ఫరిశ్తా నుండి దేవతగా అవ్వాలి. కనుక బ్రాహ్మణుల నుండి ఫరిశ్తా, ఫరిశ్తా నుండి దేవత - బాప్ దాదా పిల్లలందరి ఈ మూడు రూపాలను చూస్తున్నారు. మీ అందరికీ మీ మూడు రూపాలు ఎదురుగా వచ్చాయా? వచ్చాయా? బ్రాహ్మణులుగా అయితే అయ్యారు, ఇప్పుడు ఫరిశ్తాగా అవ్వాలన్నది లక్ష్యము. ఇదే లక్ష్యం కదా! ఫరిశ్తాగా అవ్వాల్సిందే. ఫరిశ్తాతనము యొక్క విశేషతలు జీవితములో ఎన్ని కనిపిస్తున్నాయి అన్నదానిని చెక్ చేసుకోండి. ఫరిశ్తా అనగా పాత ప్రపంచము మరియు పాత సంస్కారాలతో ఎటువంటి సంబంధము లేనివారు. ఫరిశ్తా అనగా కేవలం సమస్య వచ్చిన సమయములోనే డబుల్ లైట్ గా ఉండటం కాదు, కానీ సదా మనసా-వాచ-సంబంధ-సంపర్కాలలో డబుల్ లైట్ గా, తేలికగా ఉండటం. తేలికైన వస్తువు మంచిగా అనిపిస్తుందా లేక బరువైన వస్తువు మంచిగా అనిపిస్తుందా, ఏది మంచిగా అనిపిస్తుంది? తేలికగా ఉన్నదంటే ఇష్టం కదా? ఫరిశ్తా అనగా సర్వులకు, కొద్దిమందికే కాదు, సర్వులకు ప్రియమైనవారిగా మరియు అతీతమైనవారిగా ఉంటారు. కేవలం ప్రియంగా ఉండటం కాదు, ఎంత ప్రియంగా ఉంటారో అంతే అతీతంగా ఉండాలి. ఫరిశ్తా యొక్క లక్షణము ఏమిటంటే - వారు సర్వులకు ప్రియమైనవారిగా ఉంటారు. వారిని ఎవరు చూసినా, ఎవరు కలిసినా, ఎవరు సంబంధములోకి వచ్చినా, ఎవరు సంపర్కములోకి వచ్చినా, వారు - వీరు నా వారు అని అనుభవం చేస్తారు. ఉదాహరణకు బాబా గురించి - 'బాబా నా వారు' అని అందరూ అనుభవం చేస్తారు. అనుభవం చేస్తారు కదా? అలాగే ఫరిశ్తా అనగా 'వీరు నా వారు' అని ప్రతి ఒక్కరూ అనుభవం చెయ్యాలి. వీరు నా వారు అన్న అనుభవం కలగాలి ఎందుకంటే వారు తేలికగా ఉంటారు కదా, ఆ తేలికతనమనేది అందరికీ ప్రియమైనవారిగా చేస్తుంది. వీరు నా వారు అని మొత్తం బ్రాహ్మణ పరివారమంతా అనుభవం చెయ్యాలి. భారీతనము ఉండకూడదు ఎందుకంటే ఫరిశ్తా అంటే అర్థమే డబల్ లైట్ . ఫరిశ్తా అనగా సంకల్పాలు, మాటలు, కర్మలు, సంబంధ-సంపర్కాలలో అనంతములో ఉండటము. హద్దు ఉండకూడదు. అందరూ నా వారు మరియు నేను అందరివాడిని. ఎక్కడైతే 'నా వారు' అన్న అనుభవం ఎక్కువ ఉంటుందో అక్కడ తేలికతనము ఉంటుంది. సంస్కారాలలో కూడా తేలికతనము ఉంటుంది. కనుక చెక్ చేసుకోండి - ఫరిశ్తా స్థితి వరకు ఎంత శాతము చేరుకున్నాను? చెక్ చేసుకోవటం వస్తుందా? చెకర్ (చెక్ చేసుకునేవారు)గా కూడా అయ్యారు, మేకర్ (చేసేవారు)గా కూడా అయ్యారు. అభినందనలు.

బాప్ దాదాకు ఉన్న శుభమైన ఆశ ఇదే - ఇప్పుడు సమయాన్ని చూస్తుంటే, ఎవరైతే స్వయాన్ని మహారథిగా భావిస్తున్నారో, వారి స్థితి 95 శాతము ఉండాలి. ఉండాలి కదా! (ఎవరో 98 శాతం వరకు చేరుకుంటాము అని అన్నారు) అభినందనలు. గులాబ్ జామ్ తినండి, ఎందుకంటే - అలా 'అవ్వాల్సిందే' అన్నదానిని చూస్తున్నారు మరియు తెలుసుకున్నారు కూడా. అయిపోతాములే అని కాదు, అవ్వాల్సిందే. లే, లే అని అనవద్దు, అయిపోతాములే, చూస్తాములే... ప్రయత్నిస్తాములే... ఇప్పుడు ఈ భాషను పరివర్తన చేసుకోండి. ఏ సంకల్పము చేసినా, ఆ సంకల్పము ఎంత శాతము నిశ్చయంతో ఉంది మరియు సఫలతాపూర్వకంగా ఉంది అన్నదానిని చెక్ చేసుకోండి. ఇప్పుడు చెక్ చేసుకునే వేగాన్ని తీవ్రతరం చేయండి. ముందు చెక్ చేసుకోండి, ఆ తర్వాత కర్మలోకి రండి. ఏ సంకల్పం వస్తే ఆ సంకల్పం చెయ్యటం, ఏ మాట వస్తే ఆ మాట మాట్లాడటం, సంబంధ-సంపర్కాలలో ఏముంటే అదే, ఇలా ఉండటం కాదు. వి.వి.ఐ.పి.లు ఎవరైతే ఉంటారో వారి విషయములో ఎంత చెకింగ్ జరుగుతుందో తెలుసు కదా. ప్రతీది మొదట చెక్

చేస్తారు, ఆ తర్వాత అడుగు వేస్తారు. కనుక ఇప్పుడు రెండు గంటలు, నాలుగు గంటలు తర్వాత చెక్ చేసుకుంటే అది నడవదు. మొదట చెకింగ్ చేసుకోవటము, ఆ తర్వాత అడుగు వెయ్యటము, ఎందుకంటే ఈ రోజుల్లోని వి.వి.ఐ.పి.లు ఎవరైతే ఉన్నారో, వారు ఒక్క జన్మకు వి.వి.ఐ.పి.లు. అది కూడా కొద్ది సమయము కొరకే అలా ఉంటారు, కానీ సృష్టి డ్రామాలో బ్రాహ్మణుల నుండి ఫరిశ్తాలుగా అయ్యే మీరు ఎన్ని వి.వి.(వెరీ, వెరీ)లైనా పెట్టుకోండి, మీరు అంత అలాంటి వారు. చూడండి, మీరు మీ ముందు ఎన్ని వి.వి.వి.లు అయినా పెట్టుకుంటూ వెళ్ళండి. మీరు పూజింపబడుతున్న మీ చిత్రాన్ని అయితే చూసారు కదా, దానిని చూసారు కదా. మందిరాన్ని చూడకపోయినా కానీ ఫోటోనైతే చూసారు, ఇప్పుడు కూడా వాటికి ఎంత విలువ ఉంది. మందిరాలు ఎంత పెద్ద-పెద్దవి తయారుచేస్తారు, కానీ ఆ మందిరములోని మీ చిత్రమైతే మూడు అడుగులే ఉంటుంది, అంటే మీకు ఎంత విలువ ఉంది! జడ చిత్రానికి కూడా విలువ ఉంది, విలువ ఉంది కదా! మీ జడ చిత్రాన్ని దర్శించుకోవటానికి ఎంత పెద్ద క్యూ ఉంటుంది మరియు చైతన్యములో కూడా మీరు ఎంత వి.వి.ఐ.పి.లు. అందుకే అడుగు వేసేకంటే ముందే చెక్ చేసుకోండి, అడుగు వేసేసిన తర్వాత చెక్ చేసుకుంటే అప్పుడు ఆ అడుగు వ్యర్థమైపోయినట్లు. వేసేసిన ఆ అడుగు మరలా మీ చేతికి రాదు. అజ్ఞానకాలములో కూడా అంటారు - బాగా ఆలోచించి, అర్థం చేసుకుని పని చెయ్యండి, పని చేసిన తర్వాత ఆలోచించటం కాదు. ముందు ఆలోచించండి, ఆ తర్వాత చేయండి. మీ స్వమానము అనే సీట్ పై ఉండండి. ఎంతగా పొజిషన్ లో ఉంటారో, అంతగా అపోజిషన్ ఉండదు. మాయ అపోజిషన్ (విరోధము) కూడా మీరు పొజిషన్ లో లేనప్పుడే జరుగుతుంది. ఇప్పుడు బాప్ దాదా అడుగుతున్న ప్రశ్న ఏమిటంటే - అందరికీ సంపూర్ణంగా అవ్వాలి, సంపన్నంగా అవ్వాలి అన్న లక్ష్యమైతే ఉంది, లక్ష్యము ఉందా లేక కొద్దికొద్దిగానే అలా అవ్వాలా? లక్ష్యము ఉందా? అందరికీ లక్ష్యము ఉన్నట్లయితే చేతులెత్తండి. సంపూర్ణంగా అవ్వాలా? మంచిది. ఎప్పటికల్లా అవుతారు? మిమ్మల్ని ప్రశ్నిస్తుంటారు కదా, స్టూడెంట్స్ ను కూడా టీచర్లు ప్రశ్నిస్తుంటారు కదా - మీ లక్ష్యము ఏమిటి అని? మరి ఈ రోజు బాప్ దాదా విశేషంగా టీచర్లను అడుగుతున్నారు. 30 సంవత్సరాల నుండి ఉన్నవారు కూర్చుని ఉన్నారు కదా. ఈ 30 సంవత్సరాల వారు రేపే పరస్పరం కూర్చుని ప్రోగ్రామ్ ను తయారుచేయాలి. మీటింగులైతే చాలా చేస్తారు. బాప్ దాదా చూస్తుంటారు - మీటింగ్ సిట్టింగ్స్, మీటింగ్ సిట్టింగ్స్... కానీ ఇప్పుడు - ఎప్పటికల్లా సంపన్నంగా అవుతారు అన్నదాని గురించి మీటింగ్ చెయ్యండి. ఇతర ఫంక్షన్లు అన్నీ చేస్తారు, ఫలానా ప్రోగ్రాం ఫలానా డేట్ లో చెయ్యాలి అని డేట్ ను ఫిక్స్ చేస్తారు, మరి దీని డేట్ ను ఫిక్స్ చేయ్యరా? ఎన్ని సంవత్సరాలు కావాలో చెప్పండి. ఎందుకు? బాబా ఎందుకు అడుగుతున్నారు? ఎందుకంటే - ఎప్పుడు వినాశనం చెయ్యాలి అని బాబాను ప్రకృతి అడుగుతుంది. మరి బాప్ దాదా ఏమి జవాబు చెప్పాలి. బాప్ దాదా పిల్లలనే అడుగుతారు కదా. ఎప్పటి కల్లా? ఎప్పటి కల్లా అన్నదే నేటి విశేష టాపిక్. డబుల్ విదేశీయులు కూర్చుని ఉన్నారు కదా, మరి డబుల్ పురుషార్థము జరుగుతుంది కదా. అద్భుతము చెయ్యండి. విదేశీయులు ఉదాహరణగా అవ్వండి - బ్రాహ్మణ పరివారం ఎదురుగా, విశ్వం ఎదురుగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వటంలో ఉదాహరణగా అవ్వండి, సర్వ శక్తులతో, సర్వ గుణాలతో సంపన్నంగా అనగా సంపూర్ణంగా అవ్వాలి, అన్నింటిలోనూ. మనసా, వాచా, సంబంధము, సంపర్కము - ఈ నాల్గింటిలో ఒకవేళ ఒక్కదానిలో అయినా బలహీనంగా ఉండిపోయినట్లయితే సంపన్నము అని అనరు. నాలుగు విషయాలు గుర్తున్నాయి కదా - మనసా, వాచ మరియు సంబంధ-సంపర్కము, ఇందులో కర్మ కూడా వచ్చేస్తుంది. ఈ నాలుగు విషయాలలోనూ. మనసా, వాచాలో మేము మంచిగా ఉన్నాము, కానీ సంబంధ-సంపర్కములో కొంచెం సరిగ్గా లేము అని ఇలా అనటం కాదు. మీరు ఎవరి ఎదురుగా వెళ్ళినా, ఎవరి సంపర్కములోకి వెళ్ళినా, 'వీరు నా వారు' అని వారు అనుభవం చెయ్యాలి అని వినిపించాము కదా! నా వారు అని అనుకున్నప్పుడు వారిపై అధికారము ఉంటుంది కదా. ఇతరులతో అంత తేలికతనము అనిపించదు, కాస్త భారీతనము అనిపిస్తుంది కానీ నా వారు అన్నవారితో తేలికతనము అనిపిస్తుంది. అందరితోనూ తేలికగా ఉండండి. కేవలం మా జోన్ వారితో తేలికగా ఉంటాను, మా సెంటర్ వారితో తేలికగా ఉంటాను అని కాదు. ఒకవేళ మీ జోన్ వారితో మాత్రమే లేక మీ సెంటర్ వారితో మాత్రమే తేలికగా ఉంటే మరి విశ్వ మహారాజులుగా ఎలా అవుతారు? అలా అయితే విశ్వ కళ్యాణకారులుగానూ అవ్వలేరు, విశ్వ మహారాజులుగానూ అవ్వలేరు. రాజు అంటే కేవలం సింహాసనంపై కూర్చోవటమే కాదు, రాజధానిలో రాయల్ ఫ్యామిలీ వారికి కూడా రాజ్యపు రాజ్యాధికారం ఉంటుంది. మరి ఏం చేస్తారు? 'ఎప్పటి కల్లా' అన్న ప్రశ్నకు జవాబు ఇస్తారు కదా! మీటింగ్ పెట్టుకుంటారా! మీటింగ్ పెట్టుకుని ఫైనల్ చెయ్యండి. సరేనా? అచ్ఛా!

అందరూ బాగున్నారా. చెయ్యాల్సిందే, అవ్వాల్సిందే అన్న ఉల్లాసము వస్తుందా? బాప్ దాదా ఉల్లాస-ఉత్సాహాలను ఇప్పిస్తారు. వీరు ఉల్లాస-ఉత్సాహాలలో ఉన్నారు అన్నది మాయ చూసినప్పుడు అది ఏదో ఒకటి చేసేస్తుంది ఎందుకంటే ఇప్పుడు మాయకు కూడా అంతిమ కాలము సమీపంగా ఉంది కదా. కనుక అది తన అస్త్ర-శస్త్రాలేవైతే ఉన్నాయో,

వాటినన్నింటినీ ఉపయోగిస్తుంది. అంతేకాక మాయ ఎలా పాలన ఇస్తుందంటే, ఇది మాయ పాలన అన్నది కూడా అర్థం చేసుకోలేకపోతారు, ఇది మాయ మతమా లేక బాబా మతమా అన్నది అర్థం చేసుకోలేకపోతారు, వాటిని కలిపేస్తారు. ఈ ఫరిశ్తాతనములో మరియు పురుషార్థములో ఏదైతే ఆటంకము కలుగుతుందో, దానికి కారణము కేవలం రెండు పదాలే - అవి సాధారణమైన పదాలే, అవి కష్టమైనవి కూడా కాదు మరియు అందరూ వాటిని అనేక సార్లు ఉపయోగిస్తారు కూడా. అవి ఏమిటి? నేను మరియు నాది. ఈ నేను మరియు నాది అనేవాటిని పరివర్తన చేసేందుకు బాప్ దాదా చాలా సహజమైన విధిని ఇంతకుముందు కూడా తెలియజేసారు, గుర్తుందా? చూడండి, ఏ సమయములో అయితే మీరు 'నేను' అన్న మాటను ఉపయోగిస్తారో, ఆ సమయములో 'నేను ఉన్నదే ఆత్మగా' అన్న విషయము మీ ఎదురుగా రావాలి. 'నేను' అని అనండి మరియు ఎదురుగా ఆత్మ రూపాన్ని తీసుకురండి. నేను అన్న పదం ఉపయోగించినప్పుడు 'నేను ఆత్మను' అన్న మాట ఊరికే అలా అనటం కాదు. దానిని న్యాచురల్ గా స్మృతిలోకి తీసుకురండి. నేను అన్న పదం వెనుక ఆత్మ అని పెట్టండి. నేను ఆత్మను. 'నాది' అన్న పదం ఉపయోగించినప్పుడు ముందుగా 'నా బాబా' అని అనండి. నా రుమాలు, నా చీర... ఇది నాది... కానీ ముందుగా 'నా బాబా' అని అనాలి. నాది అన్న పదం పలకగానే బాబా ఎదురుగా రావాలి. నేను అన్న పదం పలకగానే ఆత్మను ఎదురుగా రావాలి. దీనిని నేచర్ గా మరియు నేచురల్ గా చేసుకోండి. సహజమే కదా లేక కష్టమా? నేను ఆత్మను అన్న విషయమైతే ఎలాగూ తెలుసు. కేవలం ఆ సమయంలో అది స్వీకరించరు. తెలుసుకోవటమైతే 100 శాతము తెలుసుకున్నారు, కానీ స్వీకరించటమనేది పర్సెంటేజ్ లో ఉంది. దేహాభిమానము నేచురల్ అయిపోయింది కదా, నేను దేహాన్ని అన్నది ఏమైనా గుర్తు చేసుకోవాల్సి ఉంటుందా, న్యాచురల్ గా గుర్తుంటుంది కదా. నేను అన్న పదం నోటితో పలికే కంటే ముందు సంకల్పములో వస్తుంది కదా. సంకల్పములో కూడా నేను అన్న పదం వచ్చినప్పుడు వెంటనే ఆత్మ స్వరూపము ఎదురుగా రావాలి. ఈ అభ్యాసం చెయ్యటం సహజం కాదా? కేవలం నేను అన్న పదాన్ని మాత్రమే పలకడం కాదు, కానీ దానితో పాటు ఆత్మను అని కూడా అనండి, అప్పుడు పక్కా అయిపోతుంది. శరీరానికి పెట్టిన పేరు పక్కా అయిపోయింది కదా. మీ పేరు గల వారినెవరినైనా పిలిచినా కూడా మీరు అటువైపు చూస్తారు. అలా నేను ఆత్మను. ఆత్మ యొక్క ప్రపంచము బాప్ దాదా, ఆత్మ యొక్క సంస్కారము బ్రాహ్మణుల నుండి ఫరిశ్తా, ఫరిశ్తా నుండి దేవతగా. మరి ఏం చేస్తారు? ఈ మనసు యొక్క డ్రిల్ ను చెయ్యండి. డ్రిల్ చెయ్యండి, డ్రిల్ చెయ్యండి, ఎక్సర్ సైజ్ చెయ్యండి అని ఈ రోజుల్లోని డాక్టర్లు కూడా చెప్తుంటారు. కనుక ఈ ఎక్సర్ సైజ్ ను చెయ్యండి. నేను ఆత్మను, నా బాబా. ఎందుకంటే సమయం యొక్క వేగాన్ని డ్రామానుసారంగా స్లో చేయాల్సి వస్తుంది. వాస్తవానికి రచయిత వేగంగా ఉండాలి, రచన కాదు. కానీ ఇప్పటి అనుసారంగా సమయం వేగంగా వెళ్తూ ఉంది. ప్రకృతి ఎవర్రెడీగా ఉంది, కేవలం ఆజ్ఞ కోసమని ఆగి ఉంది. డ్రామా సమయమే ఆజ్ఞాపిస్తుంది కదా. స్థాపన చేసేవారు ఒకవేళ ఎవర్రెడీగా లేకపోతే మరి వినాశనం తర్వాత ప్రళయం జరుగుతుందా? ప్రళయం జరిగేది ఉందా? లేక వినాశనం తర్వాత స్థాపన జరగాల్సిందేనా? కనుక స్థాపనకు నిమిత్తమైనవారు ఇప్పుడు సమయమనుసారంగా ఎవర్రెడీగా అవ్వాలి. బాప్ దాదా ఇదే చూడాలని కోరుకుంటున్నారు. బ్రహ్మాబాబా అర్జునుడిగా అయ్యారు కదా, ఉదాహరణగా అయ్యారు కదా! ఇలా బ్రహ్మాబాబాను ఫాలో చేసేవారు ఎలా తయారవుతారు? స్వయాన్ని కూడా చూసుకోండి, సమయాన్ని కూడా చూడండి.

బాప్ దాదా ఇంతకుముందు కూడా చెప్పారు - వర్తమాన సమయములో బ్రాహ్మణుల నుండి ఫరిశ్తాలుగా అయ్యే ఆత్మలైన మీరందరూ నిమిత్త భావము మరియు నిర్మాన భావము, ఈ రెండు పదాలను అండర్ లైన్ చేసుకోవాలి. దీని వలన దేహాభిమానానికి చెందిన నేను అన్న భావము సమాప్తమైపోతుంది. నాది అన్న భావము కూడా సమాప్తమైపోతుంది. నేను నిమిత్తుడిని మరియు నిర్మాన స్వభావము ఉండాలి. ఎంత నిర్మానులుగా ఉంటారో అంతగా గౌరవము లభిస్తుంది ఎందుకంటే ఎవరైతే నిర్మానులుగా ఉంటారో వారు అందరికీ ప్రియమైనవారిగా అవుతారు. మరియు ఎప్పుడైతే ప్రియమైనవారిగా అవుతారో అప్పుడు గౌరవమనేది స్వతహాగానే లభిస్తుంది. కనుక నిమిత్త మరియు నిర్మాన భావము మరియు భావన, శుభ భావన. భావము మరియు భావన అనే రెండు విషయాలు ఉంటాయి. కనుక నిమిత్త మరియు నిర్మాన భావము మరియు భావన, అలాగే ప్రతి ఒక్కరి పట్ల శుభ భావన, శుభ కామన. ఎవరు ఎలా ఉన్నా సరే, మీ నిమిత్త, నిర్మాన భావము మరియు శుభ భావన వాయుమండలాన్ని ఎలా తయారుచేస్తుందంటే, ఇక ఎదుటివారు కూడా ఆ వైబ్రేషన్స్ తో మారిపోతారు. చాలామంది పిల్లలు ఆత్మిక సంభాషణ చేస్తుంటారు కదా, అప్పుడు ఏమంటారంటే, మేము ఒక నెల బట్టి శుభ భావన పెట్టాము, కానీ వాళ్ళు మారనే మారరు. అప్పుడు అలసిపోతారు, నిరాశపడతారు. ఇప్పుడు పాపం, ఆ అభాగ్యుని వృత్తి మరియు దృష్టి ఉండడమే రాయిలా ఉన్నాయి, కావున అవి మారటానికి కాస్త సమయమైతే పడుతుంది కదా. సరే, పోనీ వారు మారలేదనుకోండి, మిమ్మల్ని మీరైతే మంచిగా ఉంచుకోండి కదా. మీరైతే మీ పొజిషన్ లో ఉండండి కదా. మీరెందుకు నిరాశపడతారు.

నిరాశపడకండి. సరే, వారు మారకపోయినా కానీ నేనైతే వారితోపాటు మారిపోకూడదు. ఒకవేళ మీరు నిరాశపడుతున్నారంటే, వారు శక్తిశాలి అయినట్లు, ఎందుకంటే వారు మిమ్మల్ని మార్చేసారు. మీరు మీ స్వమానమనే సీట్ ను ఎందుకు వదులుతారు? వ్యర్థ సంకల్పాలు కూడా తలెత్తకూడదు, ఎందుకని? 'ఎందుకు' అని అన్నారంటే వ్యర్థ సంకల్పాల ద్వారం తెరుచుకుంటుంది. ఆ ద్వారం చాలా కష్టం మీద మూసివేయబడుతుంది. అందుకే 'ఎందుకు' అని ఆలోచించకండి, దయార్ద్ర హృదయులుగా అయ్యి వైబ్రేషన్లు ఇస్తూ ఉండండి. మీరు మీ సీట్ ను వదిలేసి ఎందుకు నిరాశకు లోనవుతారు? గుర్తు పెట్టుకోండి - పొజిషన్ నుండి కిందకు రాకండి, అలా వస్తే చాలా అపోజిషన్ (విరోధము) జరుగుతుంది. వ్యక్తికి-వ్యక్తికి మధ్యన అపోజిషన్ అయిపోతుంది, స్వభావ-సంస్కారాలలో అపోజిషన్ అయిపోతుంది, ఆలోచనలలో అపోజిషన్ అయిపోతుంది, అందుకే పొజిషన్ లో ఉండండి. మరి రేపు ఏం చేస్తారు? గుర్తుందా? బాప్ దాదాకు ప్రేమ ఉంది కదా, అందరూ బ్రహ్మాబాబా సమానంగా అయిపోవాలి అని బాప్ దాదా కోరుకుంటున్నారు. బాబా ఎదురుగా అపోజిషన్ రాలేదా, బ్రహ్మాబాబా ఎదురుగా అపోజిషన్ జరగలేదా? మాయ అపోజిషన్ కూడా వచ్చింది, ఆత్మల ద్వారా కూడా అపోజిషన్ వచ్చింది, ప్రకృతి ద్వారా కూడా అపోజిషన్ వచ్చింది, కానీ బ్రహ్మాబాబా తన పొజిషన్ ను వదిలారా? వదల్లేదు కదా? కనుకనే ఫరిశ్తాగా అయ్యారు కదా. కనుక ఇప్పుడు మీరు స్వయాన్ని అయితే ఫరిశ్తాగా భావిస్తూ నడుచుకోండి, నేను ఫరిశ్తాను... అంతేకాక ఇతరులను కూడా ఫరిశ్తా రూపములో చూడండి, అందరూ ఫరిశ్తాలే. నాకు ఈ పాత ప్రపంచముతోనూ సంబంధము లేదు, పాత సంస్కారాలతోనూ సంబంధము లేదు, అలాగే ఈ బ్రాహ్మణులెవరికీ కూడా వీటితో సంబంధము లేదు. అంతా సమాప్తము. మీరు కూడా ఫరిశ్తా, వారు కూడా ఫరిశ్తా - ఈ దృష్టితోనే చూడండి. వాయుమండలాన్ని వ్యాపింపజేయండి. అచ్ఛా!

ఇప్పుడు ఒక్క నిమిషము సర్వ శక్తులతో సంపన్నమై విశ్వములోని ఆత్మలకు ఎటువంటి శక్తిశాలి కిరణాలను ఇవ్వండంటే, ఇక నలువైపులా మీ శక్తుల వైబ్రేషన్లు విశ్వములో వ్యాపించాలి. (పూర్తి నిశ్శబ్దము). అచ్ఛా!

నలువైపులా ఉన్న బ్రాహ్మణుల నుండి ఫరిశ్తాలుగా అయ్యే పిల్లలకు, సదా స్వదర్శనము ద్వారా స్వయాన్ని చెక్ చేసుకుని చేంజ్ చేసుకునేవారికి, బ్రహ్మాబాబాను ఫాలో చేసే ఆజ్ఞాకారీ పిల్లలకు, సదా డబల్ లైట్ గా ఉంటూ సేవ మరియు పురుషార్థము చేసే ఫరిశ్తా ఆత్మలకు, సదా మీ పొజిషన్ అనే సీట్ పై సెట్ అయ్యి అపోజిషన్ ను సమాప్తము చేసే మాస్టర్ సర్వ శక్తివంతులైన పిల్లలకు, సంగమయుగ ప్రత్యక్ష ఫలాన్ని అనుభవం చేసే బాబాకు సమీపమైన పిల్లలకు బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు నమస్తే.

వరదానము:- ప్రత్యక్షతా సమయాన్ని సమీపంగా తీసుకువచ్చే సదా శుభచింతక మరియు స్వ చింతక భవ

సేవలో సఫలతకు ఆధారము - శుభచింతక వృత్తి, ఎందుకంటే మీ ఈ వృత్తి ఆత్మల యొక్క గ్రహించే శక్తిని మరియు జిజ్ఞాసను పెంచుతుంది, దీని ద్వారా వాణి సేవ సహజంగా సఫలమవుతుంది మరియు స్వయం గురించి స్వ చింతన చేసే స్వ చింతక ఆత్మలు సదా మాయాప్రూఫ్ గా ఉంటూ, ఎవరి బలహీనతలనైనా గ్రహించడం నుండి, వ్యక్తులు మరియు వైభవాల ఆకర్షణల నుండి విముక్తులుగా అవుతారు. కావున ఎప్పుడైతే ఈ రెండు వరదానాలను ప్రత్యక్ష జీవితంలోకి తీసుకువస్తారో, అప్పుడు ప్రత్యక్షతా సమయము సమీపంగా వస్తుంది.

స్లోగన్:- మీ సంకల్పాలను కూడా అర్పించివేసినట్లయితే సర్వ బలహీనతలు స్వతహాగా దూరమైపోతాయి.

అవ్యక్త ప్రేరణలు - ఆత్మిక స్థితిలో ఉండే అభ్యాసము చెయ్యండి, అంతర్ముఖులుగా అవ్వండి

పరమాత్మ ప్రేమను అనుభవం చేసుకునేందుకు అంతర్ముఖులుగా అయ్యి ఈ దేహము నుండి అతీతముగా దేహీ (ఆత్మిక) రూపములో స్థితులై ఉండే అభ్యాసాన్ని పెంచండి. సదా అంతర్ముఖత అనే గుహలో ఉన్నట్లయితే పాత ప్రపంచ వాతావరణము నుండి అతీతముగా అవుతూ ఉంటారు. వాతావరణ ప్రభావములోకి రారు.